సభోజనాలు పెట్టాను. మీకు యేంఅనుమానం అక్కరలేదు. నాది మంచిదారుఢ్యమైన శరీరం లెండీ మాతండ్రి 108 యేళ్లు బ్రతికాడు. మా తాత 120 యేళ్లు బ్రతికాడు. యింకను మేనత్త 109 యేళ్లు బ్రతికింది. నేనుకూడ ఒకటిరెండు సంవత్సరాలా యిటోఅటో బ్రతుకుతాను. అది కాకపోయిన నేను యిప్పుడు తులం 40 రూపాయిలు ఖరీదైన వసంతకుసుమాకరం సేవిస్తున్నాను. దానికేంకాని మీదగ్గర యెవరైనా అమ్మాయిలు వున్నారాయేమిటిఅన్నాడు ఆతురతతో. అందుకేనండి మిమ్మల్ని అడగటం. మా స్నేహితుడి అప్పగారు వుందిలెండి. ఆవిడ పెళ్ళిచేసుకున్న ఏడాదిలోనే భర్తపోయాడు. పాపం సభాపూజ్యతంకోసం మళ్ళీపెళ్లిచేసుకుంది. ఆమొగుడుకూడా పోయాడు. ఇప్పటికి యింట్లోంచి యివతలికి రావడం లేదు. ఆపిల్లని మీకుయిచ్చి వివాహం చేయిస్తాను. మీయిద్దరికి సరిపోతుంది. అన్నాడు.

ఆనేటప్పటికి తాచుపాముకువచ్చినంత కోపం వచ్చింది. నన్ను వేళాకోళం చేస్తున్నావా నను వెధముండని పెళ్ళి చేసుకొమ్మంటున్నావా! దుర్మార్గుడా! ఛీ! పో! అన్నాడు. అదికాదు కోపపడకండి తాతగారు. పోనీ మీరు యిప్పుడుసభాపూజ్యత కోసం మీరు పెళ్ళిచేసుకుంటారు. మీరు పోయాక మీభార్యకి సభాపూజ్యత వుండదుగదా? అప్పుడు పోనీ ఆవిడమళ్లీ పెళ్లి చేసుకోవడానికి యిప్పుడుమీరు అంగీకరిస్తారా? మీకు ఒకక్షణంలో పెళ్లిచేస్తాను. అన్నాడు.

మాట్లాడకుండా యింటికి వెళ్లిపోయాడు. తనుచెయ్యబోయెది చాలఅక్రమము అని అనుకున్నాడు. మనిషిలో కొంతమార్పు కనబడింది. సంఘంలో జరిగే యిటువంటి దురాచారాలు మాన్పాలిఅనుకున్నాడు. తనేముందు ఆదర్శప్రాయుడనై పోదాం అనుకున్నాడు. కొడుకుకోసం వూరంతా వెతికి తీసుకొనివచ్చాడు. నేనుచేసినది తప్పు సుమాఅని ఒక్క మాటు కొడుకుని ఆలింగనంచేసుకున్నాడు.

## రా జీ.

జి. నరసింహమూర్తి.

నాకు రాజేశ్వరికి చిన్నప్పట్నుంచి స్నేహం. మేమిద్దరం ఒకేఊళ్ళో వుండేవాళ్ళం. బొమ్మల పెళ్లిలో మొగుడుపెళ్లాం అనుకొనేవాళ్ళం. వయస్సు వచ్చేసరికి స్నేహం ప్రేమగా మారింది. నాకు 15 సంవత్సరాలు వచ్చేసరికి ఆమెకు 10 సంవత్సరాలు నిండాయి. ఆమె 4వ క్లాసు చదువుతూంటే నేను 3 ర్డు ఫారం చదివేవాణ్ని.

రాజు (అని రాజేశ్వరి పెర్ నేమ్) పెళ్లికై ఆమెతండ్రి పార్వతీశంగారు తిరిగితిరిగి ఒక సంబంధం కుదిర్చాడు. అప్పటికి రాజుకు 13 సంవత్సరాలు. ఆసంగతి నాకు తెలిసింది. ఇంక నామెను నా సహోదరి అనుకున్నాను. ఆమె నన్నుచూచి కంట నీరుపెట్టుకుంది. ఇంక రాజేశ్వరి నాదికాదు. ప్రపంచమంతా తేజోవిహీనంగా కనబడింది. చదువుచట్టు బండలయింది. ఒకప్రశ్నకు, ఇంకొక సమాధానం చెప్పేవాణ్ని. శరీరంలో గడగ్ పాటు కలిగింది. హృదయం అల్లకల్లోలం అయింది. ఎప్పుడూ రాజు జ్ఞాపకానికివచ్చేది. ప్రకృతి సౌందర్యం కళావిహీనంగా కనబడేది.

రాజు వివాహానికి మమ్మందరినికూడా పిల్చా

రు. మేమందరము వెళ్ళాము. రాజు అన్నంతినటం మానింది. కళ్ళనీళ్ళతో కడుపునింపుకుంది. చిన్నప్పటి మా స్నేహం జ్ఞాపకంవచ్చి, ఇపుడు వివాహం చేసుకోనని చెప్పింది. కాని మామనస్సులెవరు గ్రహించలేరు. ఆమెను మంగళాస్నానాలకు రమ్మనమంటే గోలపెట్టింది. తల్లి మందలించింది. ఏలాగయితేనేం వివాహమయింది.

వివాహంజరిగిన ఆరునెలలో అల్లుడు మరణించినట్లు పార్వతీశంగారికి తెలిసి రాజును స్కూలులో ప్రవేశపెట్టాడు. ఆమె తెలివిగలది కాబట్టి ఎక్కడా దండయాత్రలేకుండా స్కూల్ఫైనలు ప్యాసయింది.

నేనప్పుడు బి. యే. జూనియరు చదువుతూ ఉండేవాణ్ని. పార్వతీశంగారికి (ఆయన నాగురువుగారులెండి) నేనంటే మంచిదయా, నమ్మకం, అభిమానం. నేను శలవులకు ఇంటికివెళ్ళినప్పుడల్లా వారింటికివెళ్ళేవాడ్ని. ఆయనకు రాజు ఒకర్తే కుమార్తె. ఆమె ఇప్పుడు అనాథఅయింది. అందుచే నామెను పెద్దచదువు చదివించాలని ఆయన పట్టు. అందుచే నేచదివేకాలేజిలోనే బందరులో ఆమెను ఎఫ్.ఏ. లో ప్రవేశపెట్టేడు. బందరులో రాజుకు నాకూ ఉన్నపరిచయం కారణముచే, ఆమెకు లెక్కలుకూడా అప్పుడప్పుడు చెబుతూ ఉండేవాడ్ని. మాసహాధ్యాయులు కొందరు వేళాకోళంచేస్తే ఏదో వైరాగ్యంగా సమాధానం చెప్పేవాడ్ని.

రాజు ఇప్పుడు కాలేజిగరల్ అయింది. వేషం మారిపోయింది. ఆమె స్వాభావికంగా సుందరవిగ్రహం. ఇప్పుడు కాలేజి ఎడ్యుకేషన్ సాగింది నేను ఫిమేల్ ఎడ్యుకేషన్ ఎంకరేజి చేసేవాడ్ని. నాకు కావలసింది. అప్పు టు డేట్ ఫేషన్. నేను రోజూ ఒక ర్యాలి సైకిల్ మీద సూటులో వచ్చేవాడ్ని. రోజూ ఒక బుస్కీ-చీర కట్టుకొని, లేడీ షూ వేసికుని ఒక చేతికి గాజులూ, రెండవచేతికి బంగారు రిస్టువాచీ, మెడలో అమెరికన్ డాలరు చైన్, వేళ్ళకు ఉంగరాలూ, రోల్డుగోల్డు ఫ్రేములో కంటికి అద్దాలు, చంకలోకి రవికతో కాలేజీకి వచ్చేది.

నేను ఒకరోజున రాజు రూమ్ వద్దకు షికారు వెళ్లాను. ధైర్యంగా లోపలప్రవేసించా. డ్రాయరుమీద ఒకఉత్తరం సగంవ్రాసి ఉంది. కలము తెరిచి పెట్టిఉంది. ఆఉత్తరాన్ని దొంగతనంగా చదవటానికి ప్రారంభించా. "మూర్తిగారికి తమ ప్రియురాలు వ్రాయులేఖ"అని చదివినాను. నన్ను మూర్తి అని పిలవటం అందరికి అలవాటు. ఆ మూర్తి నేనే అని ఘాటుగా తోచింది. నాలో ప్రేమ తరంగా లుప్పొంగాయి! తరువాత మరల చదవగా ఇల్లాఉంది. "నాకు వివాహమైనను నా మనస్సు నీపైనే ఉన్నది.

అసి చదువునప్పటికల్లా నావెనుక, నాసుందరివచ్చి నిర్భయముగా కళ్లుమూసింది. 'రాజు' అన్నాను. చేతులుతీసి ఒక్కనవ్వు నవ్వింది.

" మీరానుత్తరం నన్నడగకుండా ఎందుకు చదివారు "

" చదవలేదు "

" అల్లాఅబద్ధాలాడితే ఏం వస్తుంది "

" పాపం "

" మీ వేళాకోళాలు బాగానేఉన్నాయి "

" నీవు లెక్కలుబాగా చేస్తున్నావా ?

"……… …… …"

" లైబ్రిరీ పుస్తకాలేం చదువుతున్నావు"

" మనుచరిత్ర "

ఇల్లాకాసేపు సంభాషణయింతర్వాత సాయింత్రం షైరువెళ్ళాం. నేనొక సిజరుసిగరెట్ వెలిగిం

383

చ్చి రైల్వేస్టేషన్‌వైపుగా షికారు బయలుదేరి కాసేపు కాలక్షేపంచేసి రాత్రి 8 గంటలకు ఇల్లుచేరుకున్నాం.

ఇంటికివచ్చినప్పట్నుంచి రాజుని పెళ్లిచేసుకోవాలని గట్టిపట్టు బయలుదేరింది. నాకు విడో మ్యారేజిఅంటే ఇష్టంలేదు. నేనుండగా రాజు విడో కాదని నానమ్మకం. మానాన్నగారికి విడో మ్యారేజి గిట్టదు. మాఅమ్మకు రాజుఅంటే చిన్నప్పట్నుంచి ప్రేమ. అందువల్ల మామదర్‌ను కన్విన్సు చేయగలనని నానమ్మకం. మానాన్నగారు ఈమధ్య నాకు పెళ్లిచేయాలని నిశ్చయించినట్లు తెలిసింది. వెంటనే మావూరొకపర్యాయము వెళ్లి, మానాన్నగారితో నాయిష్టమువచ్చిన పిల్లను పెండ్లాడుతానని చెప్పాను.

అప్పుడే రాజుతండ్రివద్దకుకూడా వెళ్ళాను. ఆయనకు తనకుమార్తెకు రెండవవివాహం చేయ సంకల్పించుకొన్నాడు. ఆయనదృష్టిలో నేనేఉన్నట్లు తెలిసింది. నిమ్మళంగా ఆవిషయం కదిల్చాడు.

“ కందుకూరి వీరేశలింగంగారు గొప్పమత సంస్కర్త విడోమ్యారేజిని మనవాళ్ళకు దోవ చూపాడు. ” “ తప్పకుండాను. మనముదానిని ఎంకరేజి చేయాలి. ”

“ నాకు మాఅమ్మాయికి అల్లాచేయాలని ఉంది. ఇంతవరకు ఎవరితోను చెప్పలేదు ”

“ అవశ్యం ” అన్నాను. ఇంతలో ట్రెయిన్ టైమ్ అయిందని ఆయనవద్ద శలవుతీసుకొని భోజనంచేసి ట్రెయిలోపడ్డా ! ట్రెయిను బయలుదేరింది. నామనస్సంతా రాజుమీదనే ఉంది.

ఆమెనన్ను వివాహమాడుతుందా లేక అఫానుచేస్తుందా ! అని అనుమానం నాఫేసులో లోటుపాట్లు లేవుగదా. నేను ఆడవాళ్ళ ననుకరించకుండా, (అంటే మీసాలుపూర్తిగా తీసివేయకుండా) కాఫీ, టీ, త్రాగుతూంటే మీసాలుఅడ్డుపడకుండా, సిగరెట్టు పూర్తిగాకాల్చేందుకువీలుగా, అన్నిటికి అనుకూలంగా. ఫ్రెంచికట్టు చేయించానుగదా. సిజరు ప్యాకెట్లు ఫేమస్ అబ్సర్వ్ చేస్తున్నట్లు చెబుతాయిగా ! కళ్ళకు కాళ్ళకు జోళ్ళుఉంటాయిగదా ! నేను ప్రకృతినానందిస్తూ, దానిజ్ఞాపకార్థము స్నాప్‌షాట్ తీసెందుకు కెమెరా వదలనుకదా !

సర్వకాల సర్వావస్థలందు ఏవరయాల్ భాగ్ సూట్లో వేస్తూనేఉంటాగా ! ఈఫేమస్‌కు మించిందా రాజుతో నాచిరకాలపరిచయం ఉందిగా అని ఏమేమో ఆలోచిస్తూవుండగా నేనేదిగవలసిన మసులీపట్నమ్ స్టేషన్ వచ్చింది.

అది భానువారము. మధ్యాహ్నం మూడయింది. జెట్ మాలాడ్జివద్దకు రాకుండా రాజులాడ్జివద్దకు కట్టించా. నేను వెళ్లేటప్పటికి రాజు అప్పుడే టాయిలెటుచేసుకుని కూర్చింది. నేను వెళ్లటంతోటే ఓసీటు ఆఫర్‌చేసింది.

తరువాత మాయిద్దరికి సంభాషణ ఇట్లాజరిగింది.

“ ఏమండి మూర్తిగారు ! మీరు మాఫాదర్నిచూచారా ? ”

“ ఆ చూచాను; అంతా కులాసాగాయున్నారు ”

“ విశేషా లేమిటండి ”

“ మీ ఫాదర్ ఏమిటో విడోమ్యారేజిలు మనదేశానికి అవశ్యమంటాను. నాయభిమతం అడిగారు. నేను మంచిదేఅన్నాను.

“ నాయభిమతం ఆదే ! ” అంది.

384




ఇంతలో పొద్దు గుంకింది. మేమిద్దరం షైరు బయిలుదేరాం గమ్యస్థానం తెలియకుండా బయలుదేరి సముద్రం పక్కకు చేరి అచట ఇసుక తిన్నెపై కూర్చున్నాము. మలయమారుతం వీస్తోంది. చేపలు పైకెగురుతున్నాయి అస్తభానుని అరుణ కాంతి,అనిమిషులపై బడి పసిడి కాంతులు ప్రసరింపచేస్తోంది. ఇసుక రేణువులు తళ తళ మెరుస్తున్నాయి పక్షులు తమభార్య భర్తలనుచూచుకొనేందుకు ఇండ్లు చేరుతున్నాయి. కొంతదూరంలో పచ్చగపూసిన తంగేడు మొక్కలు ఆనందంచూపిస్తూ తలలూపుతున్నాయి. అక్కడ మారాజు ఒక పాట పాడింది. చీకటి పడటం వల్ల ఇళ్లకు చేరుకున్నాం.

ఇల్లా కొన్ని రోజులు గడిచాయి. పరీక్షలయ్యాయి. మారాజుకూనాకు వెళ్లేందుకు. యింటికి వెళ్లేందుకు టిక్కెట్టుతీసుకు ట్రియినెక్కాం. ఇంటికి చేరేలోపల మేమిద్దరం మ్యారేజి చేసుకునేందుకు స్థిరంచేసుకున్నాం. ఎవరిళ్లకు వాళ్లం వెళ్లాం.

నేను మాఅమ్మతో రాజు చాలా గుణవంతురాలనీ, మళ్లీ పెళ్లి చేస్తారటని, అత్తవారిని సౌఖ్యపెడుతుందనీ చెప్పుతూఉండేవాడ్ని. ఒకరోజున పెళ్లి చేసుకుంటానని కూడా నిర్మొహమాటంగా చెప్పేశాను. మాఅమ్మకు ఇష్టమేయనట్టు తలూపింది.

కాని మాఫాదరు కొంచెము పెంకిమనిషి. చెపితేవినడు. సరే. ఏమైతే అవుతుందని, ఈయనకు తెలియకుండా వివాహం చేసుకుందామని నిశ్చయించి, వేసంగి శలవులలో మదాసు చూచి వస్తానని మానాన్నగారితో చెప్పి, మదాసు వెళ్లి మైలాపూరులో ఒకబస ఏర్పాటుచేసి, రాజు తండ్రికి ఫామిలీతో డబ్బు తీసుకరమ్మనమని వైరిచ్చా. ఆయనవచ్చాడు. వివాహమయింది. నేను రాజును తీసుకు ఇంటికి గృహప్రవేశానికి వెళ్ళాను. మావివాహపువార్త మొన్నటిపేపరులో ఆయన చూచాడు. మేమింటికివెళ్ళాం. మమ్మల్ని చూచి ప్రళయమార్తాండుడులా మండి కోటువేసుకొని కచ్చేరీకి వెళ్ళారు. మాఅమ్మ మమ్మల్ని గౌరవంగా ఆదరించింది. రాజును చూచి కొంచెంవెరిచిందిగాని నన్నుచూచి సంతృప్తిపడింది. మాయోగక్షేమం అడిగి మనసీకట్టుకో మంది.

నేను మానాన్నగారితో భోజనంచేస్తానంటె ఆయన కోర్టులో తొందరపనిఉండి వెళ్ళారని సద్ది చెప్పి మాకు భోజనంపెట్టింది.

మానాన్నగారు మధ్యాహ్నంవచ్చారు. బాగా ఆలోచించుకొని, శాంతించి నామీద ప్రేమచే నన్ను క్షేమసమాచారాలడిగారు. నేను రాజును తీసుకువెళ్లి "మీకోడలు ఇదిగో నాన్నా!" కొంచెం తొందర బయలుదేరినప్పటికి దాని నుపశమించుకొని మా రాజుని పలుకరించి మాతో రాజీ చేసుకున్నారు.

——:)o(:——

## నామీదే బాబోయ్!

శ్రీ వేంకటేశ్వర్లు.

[ఉత్త అనుమానం, భయం, కోపం, ఈర్ష్య వీటి పుట్టు. 'గుమ్మడికాయ దొంగంటే బుజాలు తడుముకు' న్నాడుట వెనకటికో మొగాడు. మన్నవడో ఏదో చేశాడనేకాని మనగుణలోపాల్ని సవరించుకుందామనియెవరికీవుండదు. "ఉన్న మాటంటే ఉడుకుమోత్తనం" అన్న సామెతకీ చేరుతాడు మా శెట్టి శీతయ్య. ఆతనిమీద నెవరో యెప్పుడో యేదో వ్రాశారని యేమవు. కొడుకుని చదవమని తాను అగ్గయిపోతున్నాడు. ఆసంభాషణకాస్తవిని యానందించండి. నిజంగా ఒకశెట్టి యున్నాడనీ వాడిమీదేనని అనుకునేరుగనుక కొంపముంచి. కాదు. హాస్యార్థం. నిజంగా అల్లాటివా రెవరన్నావుంటే క్షమించుగోండి.] శ్రీ. వేం.

శీతయ్యశెట్టి—అరి వీడి కుంపతెగా! నామీద వ్రాసేడా? మాదచ్చోద్! వీడి పని పట్టకుండా విడిచిపెడతానా! చూసుకో యేం చేస్తానో! ఏదీ తరువాత చదువు.

కొడుకు—"ఆశెట్టి కిద్దరు కొడుకులు"—

శీ॥ శె—ఉండు ఉండు—వీడిజిమ్మడా! నాకు ముగ్గురుకొడుకులుంటే యిద్దరనే వ్రాశాడా? నామూడవకొడుకును చంపేడా? వీడ్ని చూడు ఏంచేస్తానో! చంపడానికి వీడిష్టమేకాబోలు!

కొడుకు—"ఇరువురు కూతుళ్ళు. రంభవంటి భార్య—"

శీ॥ శె—వీడి దుంపతెగా! నాకొక్కకూతురుంటే యిద్దరని వ్రాశేడేంరా. ఈవె...యిష్టమా? నాకు కూతుర్ని పుట్టించడం? నాపెళ్లాం రంభా. ఈ...వీడమ్మా...ఎవ్వాకుదూచేడువీడు

కొడుకు—బాబా! నీమీద వ్రాసినదికాదేమో. ఏదో కథవలెనున్నది. ఒకశెట్టిని పెట్టి కథ వ్రాయుచున్నాడు కాబోలును.

శీ॥ శె—నీకు తెలియదురా! కుర్రగుంటవు నామీదే రాశేడ్రా యీచవట. చదువు ఇంకా యేం వ్రాశాడో.

కొడుకు—"ఈశెట్టి పిల్లికి బిచ్చముపెట్టువాడు కాడు. పిల్ల పెళ్ళిళ్ళవిషయంలో పదివేలవరకు నిల్వవేసినాడు. ముసలిముండకొడుకుల కంటగట్టి వారు చనినపిదప యాస్తిలాగువాడు."

శీ॥ శె—వీడిమొహం! వీడిపిండం. ఈచవట చూశాడా? నేనేంచేశానో? ఎదురుగుండావుంటే యీపాటికి.............

కొడుకు:—"ఈతడు తన వడ్డీవ్యాపారములలో నెంతమంది సంసారములనో నాశనముచేసినాడు. చేట్లడిన్నాడు. నలుగురచేత ఛీయనిపించుకున్నాడు."

386